17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 9 జనవరి 2024 : పేజీలు 10

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

## - డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి




సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈరోజు సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ మరియు ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను తీర్చడానికి తక్షణ పరిష్కార మార్గాన్ని చూపడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగినది కావున గ్రేటర్ నగర ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వారి సమస్యలను అధికారుల దృాఎష్టికి తీసుకురావాలని ఈ యొక్క ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 01:00 వరుకు నిర్వహించడం జరుగుతుంది, అధికారులందరూ తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు.

## ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను

# త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని నేరుగా ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు. మిగతా 3లో

## నాణ్యత ప్రమాణాలతో

# అభివృద్ధి పనులను చేపట్టాలి

## డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : అభివృాఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో సకాలంలో చేపట్టాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అధికారులకు సూచించారు.డివిజన్ పరిధిలోని గోపినగర్, నెహ్రూ నగర్ లలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కాలనీలలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..గోపినగర్, నెహ్రూ నగర్ లలో మరిన్ని అభివృాఎద్ధి పనులను చేపడుతామని, ఈ డ్రైనేజీ పైప్ లైన్ వేయడంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుందని తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ పైప్ లైన్ వేసిన వెంటనే దానిపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని, మిగతా 3లో

## ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపేందుకే

# కృతజ్ఞత యాత్ర



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తన గెలుపునకు కృాఎషి చేసిన ప్రజానీకానికి కృాఎతజ్ఞతలు తెలిపేందుకు వినూత్నంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కృాఎతజ్ఞత యాత్రను చేపట్టినట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. సోమవారం కృాఎతజ్ఞత యాత్ర రెండవ రోజులో భాగంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద 132 డివిజన్ పరిధిలోని వెన్నెల గడ్డ, దుర్గా ఎస్టేట్స్, వసంత విహార్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, బ్యాంక్ కాలనీ, వెంకటేశ్వర నగర్, శ్రీ రాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వర కాలనీ ఈస్ట్,

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

వెంకటేశ్వర కాలనీ వెస్ట్, గణేష్ నగర్ హౌసింగ్ సొసైటీ నందు పర్యటిస్తూ ఆయా కాలనీల వాసులకు, సంక్షేమ సంఘ సభ్యులకు ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నన్ను మీ ఇంట్లోని వ్యక్తిగా భావించి మిగతా 3లో

# గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బబ్బూరి బిక్షపతి గౌడ్ ల ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సంఘం ముఖ్య నేతలతో కలిసి వేడుకగా జరిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కాలమానిని తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... గౌడ ఐక్య సాధన సమితి తెలంగాణ ఉద్యమ సమయంలో వుట్టిన సంఘమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ్లను ఏకం చేయాలని స్థాపించినట్లు తెలిపారు. గౌడ వృాఎత్తి ప్రమాదకరమైనదనీ అన్నారు. ఔషధ విలువలు కలిగిన కల్లును, గత పాలకులు చీఫ్ డ్రింకుగా మార్చారని ఆవేదన చెందారు. గౌడ వృాఎత్తిని రక్షించడం కోసం తాము రాష్ట్రంలో 4.35 కోట్ల చెట్లను నాటామని అన్నారు. వీరికి వైన్ షావుల్లో 15% రిజర్వేషన్లు కల్పించామని బార్లు, వైన్ షావుల్లో 25 శాతం రిజర్వేషన్లు బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిందని చెప్పారు, వీరి సంక్షేమం కోసం నీరా పాలసీ, ప్రమాద బీమా, మోపెడు వాహనాలు, చెట్లు ఎక్కేందుకు సేఫ్టీ మోకులు అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ట్యాంక్ బండ మీద పాపన్న విగ్రహ స్థాపనకు నిధులతో పాటు స్థల సేకరణ కూడా చేశామన్నారు. పాపన్న జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం తరవున అధికారికంగా జరిపామని గుర్తు చేశారు. తన ఆధ్వర్యంలో ఇన్ని పనులు చేసిన గత ఎన్నికల్లో ఓటమి చెందానని అన్నారు .చేయని పనులను సోషల్ మీడియా వేదికగా తనకు అంటగడుతూ ,తన ఇమేజ్ ని డామేజ్ చేశారని అన్నారు .కాంగ్రెస్ , బిజెపిలు ఏకమై బడుగు బలహీన వర్గాల బిడ్డను అసెంబ్లీలో లేకుండా చేసేందుకు కుట్రలు పన్నారని ఆవేదన చెందారు .తాను ఓడిన నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని ,ఈ గొంతును ఎప్పటికీ అడ్డుకోలేర నీ తెలియజేశారు. తన హయాంలో కులవృాఎత్తులను ఏకం చేసినా వారు చైతన్యం కాలేకపోయారని పేర్కొన్నారు. పల్లె రవి మాట్లాడుతూ... ఉద్యమ ఫైటర్లను గెలిపించుకోలేకపోవడం బాధాకరమన్నారు. గత పది సంవత్సరాలుగా గౌడ వృాఎత్తి అభ్యున్నతి కోసం మాజీ మంత్రి ఎంతగానో కృాఎషి చేశాడని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గౌడ జాతి చైతన్యం కాకుంటే రాజకీయంగా వెనకబడి పోతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడులు ఎంత చైతన్యంగా ఉన్నా చట్టసభల్లో లేకుంటే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని గుర్తు చేశారు.

**అనంతరం అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్..** మాట్లాడుతూ... గత 12 సంవత్సరాలుగా తమ సంఘం క్యాలెండర్ ను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో గౌడ జాతి బిడ్డలకు ప్రభుత్వంతో కొట్లాడి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయించాడని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాలకు నిత్యం అందుబాటులో ఉంటూ అందరి మన్నలను పొందిన వ్యక్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నియోజకవర్గాన్ని అభివృాఎద్ధికి చిరునామాగా మార్చిన అగ్రకులాల కుట్రలకు బలైపోయాడని వాపోయారు. తన ఆధ్వర్యంలో పాపన్న జయంతి వర్ధంతులను అధికారికంగా ఘనంగా జరిపించిన ఘనత తనదే అన్నారు. తమ సంఘానికి కొండంత అండగా నిలుస్తున్న మాజీ మంత్రి కి తామంతా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు వులి శివకుమార్, గౌడ్ పంజాల నరసింహ గౌడ్ ,పొన్నం నారాయణ గౌడ్ పచ్చిమట్ల మానస గౌడ్ ,బైరి మహేందర్ గౌడ్ ,ఓంకార్ గౌడ్ ,మల్లెల బాలకృాఎష్ణ గౌడ్, కోళ్ల విక్రమ గౌడ్, ముద్రగోని రామ్మోహన్ గౌడ్, కోళ్ల విక్రమ్ గౌడ్ ,భీమ గాని సాయి గౌడ్, పరకాల రజినీకాంత్ గౌడ్ ,లింగయ్య గౌడ్, గుండు రాజు గౌడ్, పోలిశెట్టి వెంకన్న గౌడ్, నక్క కృాఎష్ణ గౌడ్, గజ్జల సత్యం గౌడ్ ,బైరగోని సదానందం గౌడ్ ,కూన రాజేశం గౌడ్ ,ఈతముల్లు ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసను అరికట్టండి - ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి

హైదరాబాద్, జనవరి 8, 2024: మహిళలపై హింసను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎఫ్ ఐ జీ వో ట్రెజరర్, ప్రసూతి గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ చైర్పర్సన్, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి తెలిపారు.మాదాపూర్ లోని హైటెక్స్ లో ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజీ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ వో జీ ఎస్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ 2024' (ఏఐసీవోజీ)లో భాగంగా సోమవారం 'ధీర – మహిళలపై హింసను అరికట్టండి' అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళకు మార్గనిర్దేశం చేసేందుకు, సహాయం చేయడానికి ఎఫ్ వో జీ ఎస్ ఐ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 9 నుంచి 11 ఏళ్ల గల పిల్లలకు మహిళలపై హింసపై చైతన్యం కలిగించడానికి రెండు గంటల ఆన్లైన్ కోర్సు ప్రారంభించామన్నారు.ప్రస్తుతం భౌతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదావు 3700పాఠశాలలను కవర్ చేశామన్నారు. ఈ ప్రోగ్రామ్ కోసం యునిసెఫ్ తో కలిశామన్నారు. ఈ ప్రోగ్రామ్ చేస్తున్న పిల్లలకు యునిసెఫ్ నుంచి సర్టిఫికేట్ పొందుతారని పేర్కొన్నారు. భారతదేశంలోని అన్ని పాఠశాలల




పాఠ్యాంశాల్లో ఈ కార్యక్రమాన్ని తప్పనిసరి చేయడమే మా లక్ష్యమన్నారు. వీరిలో సుమారు18,500 మంది ఎఫ్ వో జీ ఎస్ ఐలో 5800 మంది గైనకాలజిస్ట్లు, 6000 మంది ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనర్లుగా శిక్షణ పొందారన్నారు. వీరు దేశవ్యాప్తంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉన్నారన్నారు. ధీర ద్వారా లింగ తటస్థ సమాజం కోసం కృాఎషి చేస్తున్నామన్నారు. షీ టీమ్స్, నేషన్ అల్ కమిషన్ ఆఫ్ ఉమెన్తో కూడా భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. మహిళలపై హింస అనేది అత్యంత అవమానకరమైన మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. ఇది దాదావు 38 శాతం మంది భారతీయ మహిళలపై ప్రభావం చూవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రియాంక దత్ మాట్లాడుతూ గృాఎహ హింసను అరికట్టడానికి యువతరానికి అవగాహన కల్పించడం ద్వారా ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి, ఎఫ్ వో జీ ఎస్ ఐ అద్భుతమైన పని చేస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా వీ హబ్ సీఈవో దీప్తి రావుల మాట్లాడుతూ హింస గురించి మాట్లాడే వ్యక్తులను రక్షించే యంత్రాంగాన్ని కలిగి ఉన్నామని, ఈ అవగాహన, పిలువు ఒక్కటే చాలదన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వేధింవులు తగదన్నారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్పొరేట్ లాయర్ డాక్టర్ ధరణికోట సుయోధన్ మాట్లాడుతూ హింసపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ధీర చాలా కృాఎషి చేస్తుందన్నారు. హైదరాబాద్లో మహిళలపై 13 వేల అఘాయిత్యాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అనీ–బీట్రైస్ కిహేరా, కెన్యా, ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్టు (ఎఫ్ ఐ జీ వో), ఎఫ్ వో జీ ఎస్ ఐ ప్రెసిడెంట్ డాక్టర్ జయదీప్ ట్యాంక్, సెక్రటరీ జనరల్ డాక్టర్ మాధురీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు విస్తృతం చేయాలి -ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సూచన



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పేద ప్రజలకు వైద్య సేవలు ఉపకరించేలా అర్బన్ కమ్యూనిటీ కేంద్రాలను అభివృద్ధి చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్య తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదేశించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సక్కు బాయి నేతృత్వంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సోమవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ను సీతాఫలమండి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ విద్య, విద్యా రంగాలకు తాము అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నామని, సీతాఫలమండి కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, కొత్త భవనాల నిర్మాణం పనులను చేపట్టామని తెలిపారు. వైద్యులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# మొక్కజొన్న ఇథనాల్ ధరను పెంచాలి

BCL Industries Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బి. సీ .ఎల్. ఇండస్ట్రీ లిమిటెడ్ భారతదేశంలోని అతిపెద్ద ఆగ్రో–ప్రాసెసింగ్ తయారీ కంపెనీలలో విభిన్న వ్యాపారాలు మరియు వర్టికల్ ఇంటిగ్రేషన్లతో ఒకటి. మొక్కజొన్న నుండి ఇథనాల్ ఉత్పత్తిని పెంచడానికి ఒక ముఖ్యమైన చర్యగా, చమురు మార్కెటింగ్ కంపెనీలు (లు) ధాన్యం నుండి సేకరించిన ఇథనాల్కు లీటరుకు రూ. 5.79 అదనపు ప్రోత్సాహకాన్ని ప్రకటించాయి. ఇది మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ కోసం ప్రస్తుతం ఉన్న లీటర్కు రూ. 66.07 సేకరణ ధరపై వస్తుంది, దీనితో మొత్తం ప్రభావవంతమైన ధర లీటరుకు రూ.71.86కి చేరుకుంది. 5 జనవరి 2024 తర్వాత ఓ . ఎం . సి లు కొనుగోలు చేసిన అన్ని ఇథనాల్ సరఫరాలకు ఈ ప్రోత్సాహకం వర్తిస్తుంది, ఇది ఇథనాల్ సరఫరా సంవత్సరం 2023–24 యొక్క మిగిలిన కాలాన్ని సమర్థవంతంగా కవర్ చేస్తుంది. ఓ .ఎం. సి ప్రోత్సాహకాన్ని క్రెడిట్ నోట్స్ ద్వారా లేదా నేరుగా కొనుగోలు ఆర్డర్లలో చేర్చడం ద్వారా పంపిణీ చేస్తాయి. అంతకుముందు డిసెంబర్లో కంపెనీకి రూ. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ , ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, మరియు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మొదలైన పలు ప్రసిద్ధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నుండి ఇథనాల్ సరఫరా కోసం 560 కోట్లు. ఇండస్ట్రీస్ కొత్త బెంచ్మార్క్లను ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశంలో డిస్టిలరీ మార్కెట్ను సంస్కరించింది. సామాజిక బాధ్యతలను అమలు చేయడం, సుస్థిరతను పాటించడం మరియు కార్యకలాపాలలో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో కంపెనీ ముందంజలో ఉంది. బాధ్యతాయుతమైన సంస్థగా, పర్యావరణ అనుకూల పద్ధతులను అమలు చేయడం ద్వారా మరియు స్థిరమైన అభివృాఎద్ధిని ప్రోత్సహించడం ద్వారా మొండి (పరాలీ) దహనాన్ని నిరోధిస్తుంది. దాని అత్యాధునిక డిస్టిలరీ 2023 సంవత్సరంలో 'జీరో డిశ్చార్జ్ యూనిట్' మరియు 'ఫుల్ బ్యాక్వర్డ్ అండ్ ఫార్వర్డ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్' హోదాను సాధించడం ద్వారా సమర్థవంతమైన నీరు మరియు ప్రసరించే నిర్వహణ ప్రక్రియల కోసం గణనీయమైన ఉన్నత ప్రమాణాలను పెంచింది. ఇంకా, ఇది కలిగి ఉంది పంజాబ్ మరియు పశ్చిమ బెంగాల్ రెండింటిలోనూ 850 వరకు విస్తరించే ప్రతిష్టాత్మక ప్రణాళికతో రోజుకు 600 కిలోలీటర్ల ఆకట్టుకునే స్థాపిత సామర్థ్యం. కంపెనీ డిస్టిలరీ కర్మాగారం మరియు ఇథనాల్ ఉత్పత్తిని సులభంగా నియంత్రించడానికి మరియు నిర్వహించడానికి రూపొందించబడింది.



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధినగర్ డివిజన్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ నిర్వహించారు

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# బీఆర్ఎస్ సీనియర్ నేత మురళి మృతి పట్ల సంతాపం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకు డు మురళి మృతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సంతాపం తెలిపారు. మురళి ఎన్నో దశాబ్దాల కాలంగా తనకు ఎంతో ఆప్తుడని, తెలంగాణ ఉద్యమ సమయంలో తనతో కలిసి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారని పద్మారావు గౌడ్ ఓ ప్రకటనలో నివాళులర్పించారు. మురళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. మురళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో రెవెన్యూ అధికారులు విఫలం..

## బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్:శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ బిజెపి అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి బీజేవైఎం నేషనల్ ఆఫీసు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ కూకట్ పల్లి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర శివాలయం గుడి ఎదురుగా 276 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో సగం బిల్డింగ్ నిర్మాణం తో పాటు ప్రహరీ గోడను నిర్మించారు. ప్రహరి గోడ నిర్మాణాన్ని గతంలో రెవెన్యూ అధికారులు కూల్చివేశారని అన్నారు. మరల తిరిగి ప్రహరీ గోడను నిర్మించారని వెంటనే దాన్ని తొలగించాలని ఎమ్మార్వో ని కోరమని అన్నారు. దీనిపైన ఎమ్మార్వో , ఆర్ ఐ స్పందించి నోటీసులు ఇచ్చి తొలగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాన్ని నోటీస్ లు ఇవ్వకుండా తొలగించాల్సిన అధికారులు నోటీసుల పేరుమీద కాలయాపన చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లో రెవెన్యూ అధికారుల మాటలను సహించబోమని అధికారులు తొలగించకపోతే ప్రజాదర్బార్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం అని అన్నారు. అవసరం అనుకుంటే కోర్టుకు కూడా వెళ్తామని అన్నారు. అలాగే సర్వేనెంబర్ 336 గల ప్రభుత్వ భూమిలో కూడా అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే ధరణి నగర్ నాలపక్కన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూడా వెంటనే తొలగించాలని అన్నారు. 57 సర్వేనెంబర్ లో కూడా అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూములను కాపాడి ప్రజా అవసరాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన నిర్మాణాలను చేపట్టాలని అన్నారు. చెరువులు, నాలాలను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజిసెల్ జిల్లా నాయకులు ఎత్తరి రమేష్, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, బిజెపి నాయకులు రమేష్. ప్రకాష్, రేవంత్ యువమొర్చ నాయకులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి జోనల్ కమీషనర్ గా అభిలాష అభినవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సం దర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కూన సత్యం గౌడ్, ఏకాంత్ గౌడ్ లు సోమవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST AT: L.B NAGAR**

**O.S. No. 864 OF 2023**

**BETWEEN:**

**1. Sirangi Venu,** S/o. Sirangi Veeriah, Age 59 years, Occupation: Business, Resident of H.No.18-8-278/2/9, Uppuguda, Rakshapuram, Charminar, Hyderabad, 500053.

**2. Smt. Sirangi Venkat Laxmi,** W/o. Sirangi Venu, Age 56 years, Occupation: Housewife, Resident of H.No.18-8-278/2/9, Uppuguda, Rakshapuram, Charminar, Hyderabad, 500053. **...Plaintiffs**

**AND**

**1. All Concerned**

**2. State of Telangana,** Rep. byThe Tahsildar, Saroornagar Revenue Mandal, Ranga Reddy District,Telangana State. **...Defendants**

Whereas the above-named Plaintiffs filed the above suit for Declaration, to declare the Plaintiffs No.1 and 2 as the Legal Heirs of Late Sirangi Karthik, S/o. Sirangi Venu and entitled to the notice schedule property the matter is posted for the any claims/objections from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble Court on **24-01-2024** at 10:30 AM either in person or through an Advocate, duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in exparte.

**NOTICE SCHEDULE PROPERTY**

All that the Piece and Parcel of the open land bearing Plot No.19 Southern Part, admeasuring an area of 216 Square yards or its equivalent to 180.60 Square meters, out of total land admeasuring 443 square yards, in Survey No.60, in ward No.8, Block No.3, Situated at Hanuman Nagar, Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, Under G.H.M.C., L.B. Nagar Circle and bounded by: NORTH : Plot No.19 Northern Part. SOUTH: 25'-0' Wide Road. EAST: 30'-0' Wide Road. WEST: Neighbor's Land in Survey No.61.

**(By order of the Court)**
**K.SUDHAKAR**
**P.RAVINDER , ADVOCATES**
**H.No. 11-14-394/60, SIRI NAGAR,**
**LB Nagar, Hyderabad-74**
**Mobile: 9866267880.**

# ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపేందుకే కృతజ్ఞత యాత్ర

**మొదటి పేజీ తరువాయి :**అన్ని తామై ముందుండి పనిచేసి గెలిపించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి, నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఎల్లవేళలా కృాఎతజ్ఞుడనై ఉంటానని తెలియజేశారు. మీరు అందించిన ప్రోత్సాహం, ఇంతటి అఖండ మెజారిటీ ప్రజలకు ఇంకా ఏదో చేయాలనే నాలో మరింత బాధ్యతను పెంచిందన్నారు. నన్ను ఇంతటి మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసేందుకే ఈ కృాఎతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందన్నారు.

**వెన్నెలగడ్డలో..**రెండవ రోజు కృాఎతజ్ఞత యాత్ర సుచిత్ర వెన్నెల గడ్డలో ప్రారంభమవగా ఎమ్మెల్యే కేపీ వివేకానందకి వెన్నెలగడ్డ కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ కృాఎతజ్ఞత యాత్రలో జ్ఞానేశ్వర్, గుమ్మడి మధుసూధన్ రాజు, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గా ఎస్టేట్స్ వద్ద...** దుర్గా ఎస్టేట్స్ వద్ద కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానందకి సంక్షేమ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కృాఎతజ్ఞత యాత్రలో దుర్గా ఎస్టేట్స్ కాలనీ అద్యక్షులు విఠల్, సభ్యులు నంబూద్రి, సత్యనారాయణ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ వద్ద...** హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ కీ చేరుకున్న కృాఎతజ్ఞత యాత్ర కు హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులు ఘన స్వాగతం పలుకారు. ఈ కృాఎతజ్ఞత యాత్రలో కుంటా సిద్ది రాములు, తోకల నగేష్ రెడ్డి, డీపీ.రాములు, సి.రాజు, సురేష్, రవీందర్ రెడ్డి, డిడ్డి మల్లేషం, తోకల కనకా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డి.పద్మ, ఏ.పద్మ, అరుణ, రేఖ, అనిత, పద్మ, తార, లక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

**వసంత విహార్ వద్ద...**వసంత విహార్ వద్దకు కృాఎతజ్ఞత యాత్ర చేరుకోగా కాలనీ వాసులు ఎమ్మెల్యే కేపీ వివేకానందకి ఘన స్వాగతం పలికారు. ఈ కృాఎతజ్ఞత యాత్రలో దేవేంద్ర బాబు, వేణు, రాజేశ్వర్ రావు, జయ ప్రకాష్, సాయి, శిరీష, రేవతి, హిమజ, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బ్యాంక్ కాలనీ వద్ద..** బ్యాంక్ కాలనీ వద్దకు చేరుకున్న కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే కేపీ వివేకానందకి శాలువాతో సత్కరించారు. ఈ కృాఎతజ్ఞతా యాత్రలో బ్యాంక్ కాలనీ అధ్యక్షులు జి. సుధాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ కృాఎష్ణ గౌడ్, సభ్యులు సర్వేశ్వరరావు, వెంకట్ రెడ్డి, మల్లేష్, పివి మూర్తి, రమేష్, మోహన్ రావు, ఏం. శ్రీనివాసరావు, వెంకటేశ్వర్, కే. కే. మూర్తి, పురుషోత్తం రెడ్డి, బసంత్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఏరోనాటికల్ కాలనీ వద్ద..** కృాఎతజ్ఞత యాత్ర ద్వారా ఏరోనాటికల్ కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానందకి కాలనీ వాసులు సాధర స్వాగతం పలికారు. ఈ యాత్రలో కాలనీ వాసులు కీర్తి, కనకయ్య, ప్రవీణ్, నాగిరెడ్డి, నాగి రెడ్డి, సత్య నారాయణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ వద్ద...**ఏరోనాటికల్ కాలనీ నుంచి వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ కు చేరుకున్న కృాఎతజ్ఞత యాత్రకు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే కేపీ వివేకానందకి శాలువాతో సత్కరించారు. ఈ యాత్రలో కాలనీ వాసులు అధ్యక్షులు వేణుగోపాల్, సంక్షేమ సంఘం సభ్యులు మహేష్, రామ్ మోహన్, లక్ష్మణ్, అమర్నాథ్ రెడ్డి, ఈశ్వర్, రాంచంద్ర రెడ్డి, సృాఎజన తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వర నగర్ వెస్ట్ వద్ద..** వెంకటేశ్వర నగర్ వెస్ట్ కాలనీకి చేరుకున్న కృాఎతజ్ఞత యాత్రకు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర కార్యక్రమంలో కాలనీ అద్యక్షులు నరసింహ రెడ్డి, చక్రవర్తి, శంకర్, సమ్మయ్య, రాంచందర్, సిద్ది రాములు, సురేష్, గంగాధర్, పద్మ, మమత, జ్యోతి, నాగమణి, దీప్తి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

**రాఘవేంద్ర కాలనీ వద్ద..**రాఘవేంద్ర కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానందకి కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రలో అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, సభ్యులు ఉమాపతి, కోటేశ్వరరావు, బాల రాజు, నారాయణ, శ్రీనివాస్, శ్రీకాంత్, కిషోర్, సత్యనారాయణ, శివాజీ, నారాయణ గౌడ్, సతీష్, శ్రీనివాస్, కృాఎష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కృాఎతజ్ఞత యాత్ర గణేష్ నగర్ హౌసింగ్ సొసైటీ కి వైపుగా కొనసాగింది. **గణేష్ నగర్ హౌసింగ్ సొసైటీ వద్ద...** గణేశ్ నగర్ హౌసింగ్ సొసైటీకి చేరుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానందకి కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. ఈ యాత్రలో అధ్యక్షులు యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, రవికుమార్, వేణు చారి, అనంత రామ్ రెడ్డి, పాషా, ప్రభాకర్ రెడ్డి, విట్టల్ రెడ్డి, కుమార్, 132 డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, కాలె నాగేష్, ఏసు, విజయ్ హరీష్, సంజయ్, రాజు యాదవ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE R.R.DIST. : AT : L.B.NAGAR**

O.S. NO. 9 OF 2024

BETWEEN :

Veeramachineni Venknteswar Rao &, others ...Plaintiffs

AND

The Sub Registrar, L.B.Nagar, R.R. Dist.

All Concerned ...Defendants

To,

All Concerned .... Defendants

NOTICE

That the above named plaintiffs have filed the above said suit for Declaration of Legal Heirs of deceased Veeramachineni Pushpavathi W/o. V. Venkateswar Rao who died on 03-06-2023 and the said matter is posted on 05-02-2024. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on the said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

SCHEDULE PROPERTY

All that the open Land bearing Plot No.26 in Sy.No.22 & 23 admeasuring 150 Sq.Yds., or it's equivalent to 125.41 Sq.Mtrs., situated at Bhagyanagar Colony, Hasthinapur North Karmanghat Village, Saroornagar Revenue Mandal, R.R.District under Ward No.8, Block No.7, GHMC, L.B.Nagar Circle, R.R.District and bounded by : North : Plot No.30, South : 30' Wide Road, East : Plot No.25 West : Plot No.84

// BY ORDER OF THE HON'BLE COURT //
**P. SRIKANTH** Advocate
Cell : 9848032308

## నాణ్యత ప్రమాణాలతో

# అభివృద్ధి పనులను చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :**స్థానిక ప్రజలు కోరినట్లుగా పడిపోయిన పాత ఇనుప స్తంభాల స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ప్రజల ఇబ్బందులను దృాఎష్టిలో ఉంచుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పద్మ రావు, రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, మహేందర్ సింగ్, దస్తగిర్, సుభాష్ రాథోడ్, ఫక్రుద్దీన్, లడ్డు, తుకారాం, నవీన్, రజాక్, రియాజ్, ఖాజా, ఎజాస్, రవి, ఉమా, మహిళలు దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను త్వరగా పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**అనంతరం జిల్లా కలెక్టరు వివిధ మండలాల తహసిల్దార్లతో మాట్లాడుతూ ఏప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని, తమ పరిధిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. గృహ నిర్మాణ,ఇతర శాఖలనుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 ఆర్జీలు వచ్చాయని,అందులో అధికంగా గృహ నిర్మాణ శాఖకు 29,ఇతర శాఖలకు 38 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో 2024-25 సంవత్సరమునకుగాఉ ఐదవ తరగతిలో ప్రవేశంకోసం నిర్వహించే పరీక్ష గోడ పత్రికను కలెక్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.మధుసూదన్,ఆర్డీవో రవికుమార్,జిల్లా సంక్షేమ అధికారి ఆక్కేశ్వర్‌రావు,ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి. రమేష్,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆశన్న,జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. అధికారి పవన్‌కుమార్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జింఖానా మైదానంలో కొనసాగుతున్న యెట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి క్వార్టర్ ఫైనల్స్ ఆటల పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొమ్మిదవ యెట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి క్వార్టర్ ఫైనల్స్ ఆటల పోటీలు జింఖానా మైదానంలో సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా గాంధీ ఆసుపత్రిపై జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్,వాటర్ వర్క్స్ డిపార్టుమెంట్‌పై హైదరాబాద్ యూత్ ఫోర్స్,క్లాస్ ఫోర్స్‌పై వక్ఫ్ బోర్డు,ఉస్మానియా కళాశాలపై ఆర్టీఏ,డి.ఈ.ఓ.పై సి.ఆర్.ఓ. జట్లు విజయం సాధించాయని ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,సభ్యులు వైదిక్,శ్రీధర్‌నా యుడు,ముఖీం ఖురేషి,మహ్మద్ వహీద్‌ల ఆటల పోటీలు నిర్వహించారు.

సూర్య



# గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

- సచివాలయనగర్‌లో సందడిగా ముగ్గుల పోటీలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- వంద మందికి బహుమతులు అందజేసిన విజయ్ నేత





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసంక్రాంతి సంబురాలలో భాగంగా సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో సచివాలయనగర్‌లోని రాఘవేంద్రస్వామి మఠం రోడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేసి తమ కళను ప్రదర్శి ంచారు. ఈ సందర్భంగా వంద మంది మహిళలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ తెలుగు మహిళా అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి, టీడీపి ఉప్పల్ ఇన్‌చార్జ్ అశోక్‌గౌడ్, మాల్కాజ్‌గిరి ప్రధాన కార్యదర్శి వెంకటగాంధీ, తెలంగాణ తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సుశీల, మాల్కాజ్‌గిరి తెలుగుయువత అధ్యక్షులు సాయి నాగార్జున, సచివాలయనగర్ కాలనీ పెద్దలు హనుమంతరావు, పి.వి. సత్యనారాయణ, నారాయణ, డాన్స్ టీచర్ డాక్టర్ కృష్ణకుమారి, మిరియాల కృష్ణమూర్తి, కార్పెంటర్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీనివాస్, పంపన వెంకటేశ్వర్‌రావు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీ నిర్వాహకులు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుయువత అధ్యక్షులు, కార్పెంటర్ శీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కషబ్, సుధీర్, నవ్య, శ్వేత,ఉమ, విష్ణు, భాగ్యలక్ష్మి, అయ్యప్ప, పండు, కృష్ణ, అలీ తదితరులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు విజయ్‌నేత కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మహిళల చైతన్యం కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా టీడీపి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత తె లిపారు. సామాజిక సేవా కార్యక్రమాలలో తమ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అగ్రభాగంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# డంపింగ్ యార్డు తొలగించాలని ప్రజావాణిలో పిర్యాదు చేసిన సీపీఐ సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు, చెత్త బండి కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం ప్రజావాణిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కి సీపీఐ నియోజకవర్గ సమితి అధ్వర్యంలో సోమవారం పిర్యాదు చేసారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు మార్చడంపై అనేక సార్లు పిర్యాదు చేసిన మారుస్తాము అంటున్నారు కానీ ఇప్పడి వరకు డంపింగ్ యార్డు తరలించలేదని గుర్తు చేశారు. ఆ డంపింగ్ యార్డు వల్ల అక్కడ వున్న డబుల్ బెడ్ రూమ్ లో వుండే వారికి, సాయి నగర్, జర్నలిస్టు కాలనీ వాసులకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని అనేక సార్లు హెచ్చరించిన అధికారులు దానిపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని కోరారు. అలాగే చెత్త బండి కార్మికులను కొంత మంది దళారులు బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని చెత్త బండి కార్మికులు మా దృష్టికి తీసుకువచ్చారనీ అది ఒక పెద్ద దందాలాగ మారిందని, గతంలో గ్రామపంచాయితీగా ఉన్నపుడు ఇలాంటి ఇబ్బందులు వుండేవి కాదని ప్రభుత్వమే చెత్త సేకరించి టక్టర్లతో తరలించే వారని అన్నారు. ఇప్పుడు కూడా ప్రభుత్వమే చెత్త సేకరించి తరలించాలని డిమాండు చేశారు. దాని వల్ల ఇటు ప్రజలకు అటు చెత్త బండి కార్మికులకు న్యాయం జరుగుతుందని సూచించారు. చెత్త బండి కార్మికులకు ఎల్లవుడూ సీపీఐ పార్టీ అండగా వుంటుందని ఎవరైనా దళారులు కార్మికులను బెదిరించి డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తే పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి, జైలు పాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమా మహేష్, సీపీఐ సమితి సభ్యులు హరినాథ్ రావు, ప్రభాకర్, ఇమ్మామ్ బాయ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న కాళేశ్వరం అవినీతిపై ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష

## నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, కాంట్రాక్టర్ మెగా కృష్ణారెడ్డి లపై సి బి, సి ఐ డి ల చేత విచారణ జరిపించి, రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు షేక్ జలీల్ భాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 26న ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష చేపడుతున్నానని తెలిపారు. మెగా కృష్ణారెడ్డి కాంట్రాక్టు లైసెన్స్ రద్దు చేయాలని అన్నారు. రూ.33 వేల కోట్లతో ముగించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టును, లక్ష ముప్పై మూడు వేలకు పెంచి భారీ అవినీతికి గత ముఖ్యమంత్రి పాల్పడ్డాడని వెల్లడించారు. ప్రాణహిత చేవెళ్ల నుంచి ఎల్లంపల్లి కి రావాల్సిన నీటిని, మేడిగడ్డ అన్నారం సుందిళ్ల మీదిగా రిలీజ్ చేసి ప్రజాధనాన్ని నీటిపాలు చేశారని ఆవేదన చెందారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రాణహిత ప్రాజెక్టును 20 వేల కోట్లతో చేపట్టి 16 లక్షల ఎకరాలకు నీటిని అందిం చాడని గుర్తు చేశారు. కానీ కెసిఆర్ లక్ష కోట్లను నీటిపాలు చేసి ,లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందించలేకపోయాడని విమర్శించారు. ఈ ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని వెలికి తీయాలంటూ, గతంలో డిజిపికి వినతిపత్రం అందజేశామని అన్నారు. అయినా ఇంతవరకు ఎటువంటి కేసు నమోదు చేయలేదని తెలిపారు. డీజీపీ వెంటనే గత ముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయకపోతే రానున్న రోజుల్లో డీజీపీ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. తాము చేపట్టే దీక్షకు రైతులు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరాపార్కు కు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఎల్వోసీ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే లాస్యనందిత



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; నిరుపేద రోగులు అత్యవసర చికిత్స పొందేందుకు ఎల్వోసీ ఎంతో ఉపయోగపడుతోందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత తెలిపారు. ఎల్వోసీ విషయంలో ఏమాత్రం జాప్యం లేకుండా నిరుపేద రోగులకు త్వరగా సాయం అందేలా చూస్తామన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 7వ వార్డుకు చెందిన శ్రీదేవికి.. ఎమ్మెల్యే లాస్యనందిత ఎల్వోసీ చెక్కును అందజేశారు. చెక్కును అందజేసిన వారిలో ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు కేబీ శంకర్ రావు, ఖదీరవన్ తదితరులు ఉన్నారు.

# ఆకట్టుకున్న శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీనివాసపురం కాలనీ సంక్షేమ సంఘం సహాయ సహకారంతో కాలనీ గ్రంథాలయం భవన ప్రాంగణంలో సోమవారం జరిగిన శ్రీ రామ పాదుకా పట్టాభిషేకం ప్రవచన సప్తాహం ఆహుతులను ఆకట్టుకుంది. పండితులు వేముల రాజేశ్వర్‌రావు, జె. లక్ష్మయ్య, సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, సుగ్గున శ్రీ రాములు, పి. జనార్ధన్‌రావు, ప్రభాకర్‌రావు, శ్రీనివాసపురం కాలనీ మహిళా భక్తులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కర్త సుగ్గున శ్రీ రాములు ను శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన ప్రవచనా సప్తాహం కార్యక్రమం ఆహుతులను అలరించింది.

# నిజాం కళాశాలలో ప్రారంభమైన యువజన ఉత్సవాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నిజాం కళాశాల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వురస్కరించుకొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ భాగ్యనగర్ సంఘటన కార్యదర్శి ఆర్ విష్ణువర్ధన్ మరియు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పృథ్వి తేజ హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిజాం కళాశాల ఎంతోమంది మేధావులను తయారు చేసే గొప్ప కళాశాలని అన్నారు. ఈ కళాశాలలో చదువుకునే అందరూ, సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని పిలువునిచ్చారు. విద్యార్థులు దేశం పట్ల, సమాజం పట్ల ఆలోచించాలని కోరారు. విద్యార్థులు విద్యతోపాటు, క్రీడలలో సైతం తమ నైవుణ్యాన్ని పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వామి వివేకానంద చూపిన బాటలో నడుస్తూ తన ఆశయ సాధన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష ప్రణయ్ కార్యదర్శులు నవీన్ , రాష్ట్ర నాయకులు సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ, టౌన్ సెక్రెటరీ నవీన్, గోల్కొండ జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ అన్వేష్, కో కన్వీనర్ మోక్షిత్, రాష్ట్ర నాయకులు సాయి, జిల్లా ్రా కన్వీనర్ శివరాజ్, మెహదీపట్నం నగర కార్యదర్శి ఇబ్రహీం ,కళాశాల వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నరేందర్, మణిదీప్ , టౌన్ వైస్ ప్రెసిడెంట్ కమల్ , గోల్కొండ జిల్లా కళామంచల్ విష్ణు ,్రా కో కన్వీనర్ శివసేన , కో కన్వీనర్ ఉమేష్ , హర్ష, ధనరాజ్, శ్రీవల్లి,సంహిత, పూజ, శివ, శివ,దినేష్, జయంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పోరేటర్ పండాల సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని న్యూ గౌతంనగర్ లో ఇటీవల నిర్మించిన యూజీడీ పనులను ప్రారంభించబోయే రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఏఈ పవన్ తో కలసి పర్యావరక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఫతేనగర్ డివిజన్ పరధిలోని అన్ని బస్తీలను అన్ని విధాలా అభివృాఎద్ధి చేస్తునమాని తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టర్ తో మాట్లాడి అభివృాఎద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి కావడంతో, రూ.40 లక్షలతో నిర్మించ తలపెట్టిన అంతర్గత విడిసీసీ రోడ్ల నిర్మాణా పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. డివిజన్ పరదిలో పలు బస్తిలలో పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా నిధులను సద్వినియోగం చేసుకుని అభివృా ఎద్ధి పనులు జరుగుతున్నాయి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అనిల్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాఖుత్ పుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మరియు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్నతో కలిసి సోమవారం నియోజకవర్గంలోని పలు డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న పనులను తోర త్వరగా పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ వెంకన్న సూచించారు. నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృా ఎష్టికి తీసుకురావాలని అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్లో ఉన్న పనులు మరియు రానున్న రోజుల్లో అభివృాఎద్ధి పనులు ఒకటి ఒకటిగా పూర్తిచేసి యాఖుత్ పుర నియోజకవర్గం అభివృాఎద్ధి పథంలో తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్స్ జిహెచ్ఎంసి అధికారులు ఎంఐఎం నేతలు నాయకులు కార్యకర్తలు ఐఎస్ సదన్ డివిజన్ ఇంచార్జ్ షేక్ యునస్ పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమలనగర్ కాలనీకి సంబందించిన ప్రతీ ప్రధాన ప్రదేశంలో ప్రతీ లేన్ దగ్గర కాలనీల ఇళ్లను సులువుగా గుర్తించే విధంగా గుర్తింపు సైన్ బోర్డులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ప్రారంభించారు. . అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీకి సంబందించి ఏ విధమైన పని ఉన్నా, మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ అలాగే ఏ సమస్య ఉన్నా నా దృాఎష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, ముత్యం వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృాఎష్ణ, శశికళ, కరుణాకర్ మరియు కార్యవర్గం మరియు బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :



కూకట్ పల్లి ఇన్స్పెక్టర్‌గా కృాఎష్ణ మోహన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కూన సత్యం గౌడ్, ఏకాంత్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ..



తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్/పార్టీ క్యాలెండర్ నీ ఉప్పల్లో ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలోసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోపరాజు రవి పాల్గొన్నారు. ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేసిన కార్పొరేటర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ధరణి నగర్ లో నివసించే ఆల్విన్ ఉద్యోగి ఎట్టయ్య భార్య లలితమ్మా(78) అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను అదేశించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, డివిజి ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హర్షవర్ధన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మధు గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి కి బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్ , బాలానగర్ డివిజన్ సెక్రెటరీ హేమంత్ , మీడియా కోఆర్డినేటర్ శేఖర్ , సీనియర్ నాయకుడు తిరుపతయ్య యాదవ్ , వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన నిరంతర ప్రక్రియ

**▶▶ ప్రజలకు తోడుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం ▶▶ పేదల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్ ▶▶ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అర్హతను దరఖాస్తు చేసుకోవచ్చు ▶▶ ప్రభుత్వ చర్యలతో గులాబీ ▶▶ నేతల గుండెల్లో గుబులు ▶▶ హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :అర్హత ఉన్న ఏ లబ్దిదారు కూడా సంక్షేమ పథకాలను మిస్ కాకుండా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా నిలబడుతుందని, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో అందని వారికి పథకాన్ని వర్తింపచేయాలనే తలంపుతోనే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిరంతర కార్యక్రమంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి కొనసాగే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు సాగనుంది. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ది అందనివారికి మరో అవకాశమిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసారు.తెలంగాణ రాష్ట్రంలో సి.ఎం. రేవంత్ రెడ్డి వంద రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజాకర్షణ దిశగా సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను బి.ఆర్.ఎస్. నేతలు జీర్ణించు కోలేక పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ సి.ఎం. కె.సి.ఆర్. పాలనలో చోటుచేసుకున్న అవినీతి,ప్రజా దుర్వినియోగం, స్కామ్లపై దృాఎష్టిని కేంద్రీకరించడంతో బి. ఆర్.ఎస్. నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడంలో తప్పకుండ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధిస్తుందన్నారు. బి.ఆర్.ఎస్. పాలన అంతా అవినీతి, కుటుంబ నియంత పాలనలో తొమ్మిదిన్నర ఏళ్ళ రాక్షస పాలన కొనసాగిందని, రాష్ట్ర ప్రజలుసైతం బి.ఆర్.ఎస్. పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతను కనబర్చి, కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తు.చ. తప్పకుండ నేరవేర్చి, రాష్ట్ర ప్రజల్లో మరింత ఆదరణను సంపాదించుకుంటుందన్నారు. బి.ఆర్.ఎస్. నేతలకు అధికారాన్ని కోల్పోవడంతో, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వీరి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు మరోసారి నమ్మి మోసపోయే పరిస్థితిలో లేరని ఆయన ఏద్దేవా చేశారు.

## హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ను హైదర్ నగర్ గౌరవ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యాది రెడ్డి, రామ కోటేశ్వరరావు, మదన్ మోహన్, హనుమంత రాజు, సీతారామ రాజు, ప్రకాష్, శ్రీనివాస రావు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హరివర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శెరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో దినేష్ కుమార్, అరవింద్ రెడ్డి దిండి, కృాఎష్ణ , రాజేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి, బోయిన్పల్లి డివిజన్ రాజు, ఫతేనగర్ డివిజన్ కృాఎష్ణ, బాలాజీ నగర్ డివిజన్ నహీం, అల్లావుద్దీన్, మహిళా నాయకులు పొన్నం రజిత, నాగమణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ. 22,880 కోట్లు విలువైన 286 ఎకరాల భూమి కబ్జా

● తక్షణమే భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వం విక్రయించాలి ● నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి ● నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలి ● సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, బాల నగర్ మండల్, కూకట్ పల్లి గ్రామంలో వారసులులేని దివంగత నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ చెందిన సర్వే నెంబర్1007లోని 286 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, రూ. 22,880 కోట్లు విలువైన ఈ భూమిని బహిరంగ వేలం వేయడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం ఉపయోగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇ.టి.నరసింహా ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు విజ్ఞప్తి చేసారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ పాటు ఆయన కుటుంబం మొత్తం కూడా మరణించడంతో వేలాది కోట్ల రూపాయల విలువైన ఆ భూమిని కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ఫోర్జరీ రిజిస్ట్రేషన్ పత్రాలను సృూఎష్టించి ఆక్రమించుకుంటున్నారని చెప్పారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ చెందిన భూములకు సంబంధించిన వ్యవహారాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని, ఈ భూములకు సంబంధించి ఫోర్జరీ, నకిలీ డాక్యుమెంట్లను సృూఎష్టించిన వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కూకట్ పల్లి గ్రామంలో సర్వే నెంబర్1007లోని 286.00 ఎకరాలతో కూడిన ఈ ప్రధాన భూమి ప్రస్తుత మార్కెట్ విలువ ఎకరాకు రూ. 80 కోట్లు కాగా మొత్తం విలువ దాదావు రూ. 22,880 కోట్లు ఉంటుందని ఆయన వెల్లడించారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి బి. స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, సమితి సభ్యులు చెట్టుకింది శ్రీనివాస్ లతో కలసి ఇ.టి.నరసింహా మాట్లాడారు. సర్వే నెంబర్1007లోని 286 ఎకరాల భూమికి చట్టబద్ధమైన పట్టేదార్ అయిన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ 1960లో మరణించారని, ఆయన మరణం తరువాత, ఆ భూమి ఆయన కుమారుడు ఫజిలత్ హుస్సేన్, అతని తల్లి, సోదరుడు, సోదరీమణుల పేరు మీద హక్కుగా నమోదు చేయబడిందని, తరువాత కాలంలో ఒకరొకరుగా మొత్తం కుటుంబసభ్యులు అందరు మరణించారని ఆయన వివరించారు. సాధిక్ మొహియుద్దీన్ అనే వ్యక్తి ఆ భూములను నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ మనుమడు మహ్మద్ అలీ కొడుకు హషీమ్ అలీ అని తప్పుడు, ఫోర్జరీ మోసపూరిత హిబా, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు సృూఎష్టించి, అక్రమాలకు పాల్పడ్డాడని, హషీమ్ అలీ అనే పేరు అధికారిక రెవెన్యూ రికార్డులలో ఎక్కడా లేదని, అందుకు సంబంధించిన ఆధారాలు కూడా లేదని, ఆ డాక్యుమెంట్లు కేవలం కల్పితం మాత్రమేనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సృూఎష్టించబడిన నకిలీ డాక్యుమెంట్లతో పలు సొసైటీలు, కంపెనీలు, పలువురు వ్యక్తులు నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ కుటుంబానికి చెందిన భూములను సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. ఫ్రైమ్ ప్రాపర్టీస్ అనే సంస్థ సర్వే నెంబర్1007లోని 286 ఎకరాలలో కొంత భూమి తమదని చెబుతున్నదని, కానీ అందుకు తగిన ఆధారాలు లేవని ఆయన చెప్పారు. మరోవైపు ఫ్రైమ్ ప్రాపర్టీస్ సంస్థ ఆ భూములలో నిర్మాణాలను చేపట్టేందుకు ఎలాంటి రిజిసటషన్ చార్జీలను చెల్లించకుండా పలు డెవలప్మెంట్ అగ్రిమెంటను చేసుకుందని ఆయన తెలిపారు. హషీమ్ అలీ ఈ భూమిని ఎనిమిది మంది వ్యక్తుల భాగస్వామ్యంతో ఉన్న సహారా రియల్ ఎస్టేట్ అండ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ కన్సల్టెన్సీ కు బహుమతిగా ఇచ్చాడని, ఆ తర్వాత దాని పేరును ఫ్రైమ్ ప్రాపర్టీస్గా మార్చారని, నజీబ్ అహ్మద్ ప్రస్తుతం దాని మేనేజింగ్ పార్టనర్ పనిచేస్తున్నాడని ఈ.టి. నరసింహ వివరించారు. మరోవైపు భాగ్యనగర్ సొసైటీ, అనేక ఇతర సంస్థలు, పలువురు వ్యక్తులు అసలు పట్టేదార్ అయిన ఫజిలత్ హుస్సేన్ నుండి భూమి కొనుగోలు చేశామని వాదిస్తున్నారని తెలిపారు. మోసపూరిత పత్రాల ఆధారంగా ఫ్రైమ్ ప్రాపర్టీస్ భూమి తమదేనని చట్టపరమైన చర్యలను ప్రారంభించిందని, దానితో పాటు హైదరాబాద్ శ్రీ సిద్దార్థ ఇన్ఫ్రా టెక్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్, ఎసిఇ హెచ్ఐబిసి ప్రైవేట్ లిమిటెడ్ 2018లో జాయింట్ వెంచర్ డెవలప్ ఒప్పందాన్ని కుదుర్చుకుని పెద్ద మొత్తంలో డబ్బును అడ్వాన్స్ పొందిందని చెప్పారు. చట్ట ప్రకారం ఒక వ్యక్తికి వారసులు లేకుండా ఉంటె ఆ వ్యక్తి ఆస్తులు ప్రభుత్వానికే దక్కుతాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కబ్జాదారుల నుంచి విలువైన నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూములను కాపాడి, ఆ భూములను ప్రభుత్వమే విక్రయించి, వచ్చే ఆదాయంతో ప్రజా అవసరాలకు, ప్రభుత్వ పథకాల అమలు చేయాలనీ, నకిలీ పత్రాలు సృూఎష్టించి కబ్జాలకు పాల్పడ్డ సంఘ విద్రోహ శక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. నవాబ్ రయీస్ యార్ జంగ్ బహదూర్ భూముల వ్యవహారంపై తక్షణమే జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి, కబ్జాదారులపై కఠిన చెర్యలు తీసుకొని, భూములను స్వాధీనం చేసుకొని , ప్రభుత్వమే విక్రయించి వచ్చిన ఆదాయంతో ప్రభుత్వ పథకాలు అమలు చేయాలనీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ఇటీవలే ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కు లేఖ రాసారని ఈ. టి. నరసింహ తెలిపారు.

## వినియోగదారుల మన్ననతోనే సేవకు సార్థకత

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: వినియోగదారుల మన్నన పొందేలా సేవ లు అందించాలని,అవుడే సేవ కు సార్థకత చేకూరుతుందని వినియోగ దారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డివ్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు సోమవారం నాడు ఆయన ఆమనగల్లు లో హెచ్ పి గ్యాస్ ఎజెన్సీ ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..కొందరు వినియోగదారుల కు ఇప్పటికీ ఫోన్ ద్వారా రీఫిల్ బుక్ చేసుకోవచ్చున్న విషయం తెలియక,ఏజన్సీ కి వచ్చి తీకుకెళ్ళడం లేదా డెలివరీ బాయ్ ల పై ఆధార పడటం జరుగుతో దన్నారు. 9493602222 నంబర్ కు మిస్ కాల్ చేసి కూడా రీ ఫిల్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు.అలాగే వాట్సప్ నంబర్ 9222201122 తో కూడా బుక్ చేసుకునే సౌలభ్యం ఉందని వివరించారు.గ్యాస్ ఏజెన్సీ తో పాటు మంగళ్ పల్లి లో ఉన్న గ్యాస్ సిలిండర్ల గిడ్డంగి ని కూడా రఘునందన్ తనిఖీ చేశారు. సిలిండర్ల ను ఎవరు రవాణా చేస్తారు. రోజు ఎన్ని సరఫరా అవుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

## యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ సీఈవోగా డాక్టర్ కృష్ణారెడ్డి

**- డైరెక్టర్ల బోర్డులోకి డాక్టర్ స్టెన్ వెర్మండ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ రెండు ముఖ్యమైన మార్పులు చేసింది. ఆసియా, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికాలో ప్రెసిడెంట్గా ఉన్న డాక్టర్ ఎన్ కృూఎష్ణారెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా నియమితు లయ్యారు. ఈయన అనుభవజ్ఞుడైన కార్డియాలజిస్ట్. 1997లో కేర్ హాస్పిట ల్ను సహ-స్థాపించారు. అదే సమయ ంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గా యేల్ యూనివర్శిటీ అన్నా ఎంఆర్ లాడర్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, పీడియాట్రిక్ మెడిసిన్, ఇన్ఫెక్షియస్ డిసీజ్ ఎపిడెమియాలజీలో ప్రముఖ వ్యక్తి డాక్టర్ స్టెన్ వెర్మండ్ ను నియమించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కృూఎష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాపక సీఈవోగా, చైర్ గా డాక్టర్ విలియం హాసెల్టైన్ సహకారం ఉంటుందన్నారు. పదిహేను సంవత్సరాల క్రితం వేసిన వునాది. అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సవాళ్లు మా విజన్ కు మార్గనిర్దేశం చేస్తుందన్నారు.

# నంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్యా నేరం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; జి శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో బేగంపేట్ లోని బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా టు వీలర్స్, త్రీ వీలర్స్, ట్రాక్టర్లు, లారీలు, కార్లు వాళ్ళు నంబర్ ప్లేట్లు లేకుండా, ఉన్న వాటిని రూల్స్ ప్రకారము నిబంధనలకు అనుగుణంగా అమర్చుకోకుండ, అమర్చిన వారు పోలీసువారి నుంచి ట్రాఫిక్ ఛానల్ నుంచి తప్పించుకునే విధంగా, సగం విరిగిన నంబర్ ప్లేట్లు, అదేవిధంగా నంబర్ ప్లేట్లను విరగ్గొట్టడం, దానికి చీరలు అడ్డ పెట్టడం. లేదా చేతును అడ్డ పెట్టడం, అదేవిధంగా మాస్కులు అడ్డ పెట్టడం చేస్తున్నారు, అలా చేయడం చట్టరీత్య నేరం అని అన్నారు. అందుకోసం వాహనదారులు క్రమ పద్ధతిలో మోటర్ వాహన చట్టం ప్రకారం సరైన పాంట్ సైజులో నంబర్ ప్లేట్లు మార్చుకోవాలి. ఇంప్రాపర్ గా నంబర్ ప్లేట్లు అమర్చుకున్న వారిపైన చర్యలు తీసుకోబడును. సరైన నంబర్ ప్లేట్లు అమర్చడం వలన దొంగతనాలు, నేరాలు నివరించవచ్చును . ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పరు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపినచో అది చట్టరీత్య నేరమని తెలిపినారు. మోటారు వాహన చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పబ్లిక్ రోడ్లపై ఎవరూ వాహనం నడపకూడదు. అలా వాహనాలు నడిపినచో 5000 వరకు చలాన్, మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా పొందవచ్చు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు.మరియు వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమానికి సుమారు 150 ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీ జి.శంకర్ రాజు, ట్రాఫిక్ శిక్షణా సంస్థ, బేగంపేట్, హైదరాబాద్ వారితో పాటు శ్రీ చంద్ర శేఖర్, అమర్ ప్రేమ్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్లు మరియు శ్రీకాంత్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, కార్పొరేటర్ సహకారంతో పాపిరెడ్డి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

**చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గాంధీ, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సహకారంతో పాపిరెడ్డి కాలనీ అభివృూఎద్ధికి కృూఎషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 11, 12 బి బ్లాక్ లో సిసి రోడ్ వేస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సీసీ రోడ్డు పనులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృూఎద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో వేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ నాయకులు ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మారెళ్ల శ్రీనివాస్,తెట్టెబావి ఆనంద్, తడికల రాజి రెడ్డి, కుమార్, వేణు రెడ్డి, డేవిడ్, నర్సింగ్ రావు, ఇర్మయ్య, రవి, తిరుపతి రెడ్డి, రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గ్లాకోమా చికిత్సలో పురోగతులు

## మందులు, అంతకు మించి శస్త్రచికిత్స



**రచయిత వ్యాసం : డాక్టర్ కె హర్షిత, క్యాటరాక్ట్ , గ్లకోమా సర్జన్, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్, కూకట్‌పల్లి, హైదరాబాద్**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్లాకోమా అనేది కంటిలోపలి ఒత్తిడి పెరగడం ద్వారా వర్ణించబడే ప్రగతిశీల కంటి పరిస్థితి, ఇది చికిత్స చేయకుండా వదిలేస్తే ఆప్టిక్ నరాల దెబ్బతినడానికి మరియు దృష్టిని కోల్పోవడానికి దారితీస్తుంది. ఈ ఆర్టికల్లో, ఔషధాలు, శస్త్రచికిత్స జోక్యాలు, సాంప్రదాయ విధానాలకు మించిన అత్యాధునిక పురోగతితో సహా వివిధ గ్లాకోమా చికిత్స ఎంపికలను మేము అన్వేషిస్తాము.

1. మందులు:గ్లాకోమాను నిర్వహించడానికి ప్రాథమిక పద్ధతుల్లో ఒకటి మందుల వాడకం. ఈ మందులు కంటిలోపలి ఒత్తిడిని తగ్గించడానికి, ఆప్టిక్ నరాలకి మరింత నష్టం జరగకుండా నిరోధించడానికి రూపొందించబడ్డాయి. బీటా–బ్లాకర్స్, ప్రోస్టాగ్లాండిన్ అనలాగ్‌లు, ఆల్ఫా అగోనిస్టు, కార్బోనిక్ అన్‌హైడ్రేస్ ఇన్హిబిటర్లతో సహా అనేక తరగతుల గ్లాకోమా మందులు ఉన్నాయి. మందుల ఎంపిక రోగి యొక్క మొత్తం ఆరోగ్యం, గ్లాకోమా యొక్క తీవ్రత, ఏదైనా సంభావ్య దుష్ప్రభావాలు వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

చాలా మంది రోగులకు మందులు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ, సూచించిన చికిత్స ప్రణాళికకు కట్టుబడి ఉండటం, పరిస్థితి యొక్క పురోగతిని పర్యవేక్షించడానికి రెగ్యులర్ ఫాలో–అప్ అపాయింట్‌మెంట్లకు హాజరు కావడం చాలా ముఖ్యం.

2. లేజర్ థెరపీ:లేజర్ పెరిఫెరల్ ఇరిడోటమీ, సెలెక్టివ్ లేజర్ ట్రాబెక్యులోప్లాస్టీ, ఆర్గాన్ లేజర్ ట్రాబెక్యులోప్లాస్టీ వంటి లేజర్ థెరపీ గ్లాకోమాను నిర్వహించడానికి మరొక ఎంపిక. ఈ విధానాలు కంటి నుండి ద్రవం యొక్క పారుదలని మెరుగుపరచడం, కంటిలోని ఒత్తిడిని తగ్గించడం. మందులు మాత్రమే సరిపోనప్పుడు లేదా బాగా తట్టుకోలేనప్పుడు లేజర్ చికిత్స తరచుగా సిఫార్సు చేయబడింది.

3. శస్త్ర చికిత్సలు:లేజర్ విధానాలు కనిష్ట ఇన్వాసివ్, ఔట్ పేషెంట్ సెట్టింగ్‌లో నిర్వహించబడతాయి. రోగులు ప్రక్రియ తర్వాత వెంటనే ఇంట్రాకోక్యులర్ ప్రెషర్‌లో తాత్కాలిక పెరుగుదలను అనుభవించవచ్చు, అయితే ఇది సాధారణంగా కొన్ని రోజుల్లో తగ్గిపోతుంది.

మందులు, లేజర్ థెరపీ ఇంట్రాకోక్యులర్ ఒత్తిడిని సమర్థవంతంగా నియంత్రించని సందర్భాల్లో, శస్త్రచికిత్స జోక్యాలను పరిగణించవచ్చు. ట్రాబెక్యులెక్టమీ, సాంప్రదాయ గ్లాకోమా శస్త్రచికిత్స, కంటి నుండి ద్రవం ప్రవహించేలా కొత్త డ్రైనేజీ ఛానెల్ని సృష్టిస్తుంది, ఇంట్రాకోక్యులర్ ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రభావవంతంగా ఉన్నప్పటికీ, ఈ ప్రక్రియ సంక్రమణ, మచ్చలు వంటి కొన్ని ప్రమాదాలతో వస్తుంది.

కనిష్టంగా ఇన్వాసివ్ గ్లకోమా సర్జరీతో సహా కొత్త శస్త్రచికిత్సా పద్ధతులు, కంటి యొక్క సహజ ప్రవాహ వ్యవస్థను సవరించడం/మార్చడం ఈ విధానాలు లక్ష్యంగా ఉన్నందున, ప్రమాదాన్ని తగ్గించడం, త్వరగా కోలుకునే సమయంతో ప్రత్యామ్నాయ ఎంపికలను అందిస్తాయి.

విధానాలు కుట్టులేనివి, తక్కువ సంక్లిష్టతలతో నొప్పి తక్కువగా ఉంటాయి. కంటిశుక్లం శస్త్రచికిత్సతో కలిపి చేయవచ్చు. వ్యాధి ముదిరిన దశకు చేరుకున్న తర్వాత చేసే సాంప్రదాయ గ్లాకోమా శస్త్రచికిత్సల (ట్రాబెక్యులెక్టమీ మొదలైనవి) కాకుండా, గ్లాకోమా యొక్క ప్రారంభ దశలలో నిర్వహించబడుతుంది. తద్వారా గ్లాకోమా చుక్కల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడంలో లేదా ఆపడంలో కూడా సహాయపడుతుంది. చుక్కల కంటేని స్థిరీకరించడంలో కూడా సహాయపడుతుంది, అందువల్ల గ్లాకోమాను మెరుగ్గా నియంత్రిస్తుంది.

4. సంప్రదాయ విధానాలకు మించి:

సాంకేతికత అభివృద్ధి చెందు తున్నందున, గ్లాకోమాకు చికిత్స ఎంపికలు కూడా అభివృద్ధి చెందుతాయి. నేత్ర వైద్య రంగంలో పరిశోధన, అభివృద్ధి నిరంతర–విడుదల డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, న్యూరోప్రొటెక్టివ్ ఏజెంట్ల వంటి ఆవిష్కరణలకు దారితీసింది. ఈ పురోగతులు ఇంట్రాకోక్యులర్ ప్రెజర్‌ను తగ్గించడమే కాకుండా ఆప్టిక్ నాడిని రక్షించడం, దృశ్య పనితీరును సంరక్షించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నాయి.

అదనంగా, కొనసాగుతున్న అధ్యయనాలు గ్లాకోమా అభివృద్ధిలో జన్యుశాస్త్రం యొక్క పాత్రను అన్వేషిస్తాయి, ఒక వ్యక్తి యొక్క జన్యు ప్రొఫైల్ ఆధారంగా వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికలకు మార్గం సుగమం చేస్తాయి.మందులు, లేజర్ థెరపీ, సాంప్రదాయ శస్త్రచికిత్స లేదా అత్యాధునిక చికిత్సల ద్వారా అయినా, ప్రతి రోగి యొక్క ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా జోక్యాలను రూపొందించడం లక్ష్యం. గ్లాకోమాను సమర్థవంతంగా నిర్వహించడంలో రెగ్యులర్ కంటి పరీక్షలు, ముందస్తుగా గుర్తించడం చాలా ముఖ్యమైనవి. మీరు లేదా ప్రియమైన వారు గ్లాకోమాకు గురయ్యే ప్రమాదం ఉన్నట్లయితే లేదా లక్షణాలను అనుభవిస్తున్నట్లయితే, మీ పరిస్థితికి అత్యంత అనుకూలమైన చికిత్సా ఎంపికలను అన్వేషించడానికి అనుభవజ్ఞులైన బృందాన్ని సంప్రదించండి.

## ఇదే ఫ్రీ ఇవ్వండి : గోపరాజు రవి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మన దేశంలో తాగడానికి నీళ్ళు కొనుకొంటున్నాము.పోయడానికి రుసుము చెల్లిస్తున్నాము. ఎన్నో ఉచితాలూ ఇస్తారు కానీ మలమూత్రాలు పోవదానికి ఫ్రీ ఇవ్వాలని తెలుగు రాజ్యం ఫౌండేషన్ అధ్యక్షులు గోపరాజు రవి పేర్కొన్నారు.అలా ఇస్తే ఎక్కడ పడితే పోరు అని అన్నారు. నగరాలు పట్టణాలు శుభ్రంగా ఉంటాయి. ఆరోగ్యం భద్రత గురించి ప్రజలకు తెలుస్తుంది. దయచేసి ఇలాంటివాటిని ఉచితం ఇవ్వండి.ప్రజలును రోగాల నుంచి కాపాడండి– అని రవీ తెలిపారు రుసుము కు రీసిప్ట్ కూడా ఇవ్వరు.ఆదాయం ఎక్కువ పొందుతూ ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారని అన్నారు. రూ.5/10 చెల్లించలేక మహిళలు పిల్లలుఇబ్బంది పడుతున్నారని గోపరాజు రవి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత డాక్టర్ మల్లికార్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారికంగా వినతిపత్రం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యమ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత డాక్టర్ మల్లికార్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులు విన్నవించారు. ఈ మేరకు సోమవారం మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, కుమారుడు మను ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రదేశంలో డాక్టర్ మల్లికార్జున్ విగ్రహాన్ని నెలకొల్పడం ద్వారా దేశాభివృఎద్ధికి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి ఆయన చేసిన కృఎషిని గుర్తించాలని అభ్యర్థించారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కే యాదవరెడ్డి, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు (నారాయణపేట) కే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముదప్పరెడ్డి తదితరులు ఉన్నారు.డాక్టర్ మల్లికార్జున్ ప్రధానమంత్రులు ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు మంత్రివర్గంలో పనిచేశారు. డిఫెన్స్, రైల్వే వంటి కీలకమైన పోర్ట్‌ఫోలియోల్లో పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాల పాటు సాగిన పోరాటంలో కీలకపాత్ర పోషించారు. నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ అభివృఎద్ధి ఎనలేని కృఎషి చేశారు. మెదక్ పార్లమెంటు సభ్యుడిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. మెదక్ నియోజకవర్గ అభివృఎద్ధికి కూడా ఆయన చేసిన సేవలు కొనియాడదగినవి.తెలంగాణ ఉద్యమం పట్ల ఆయన నిబద్ధత తిరుగులేనిది. ఇది 1969 తెలంగాణ ఉద్యమంతో ప్రారంభమైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మెడిసిన్ చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘ నాయకుడిగా ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణకు రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితకాల మద్దతు ఇచ్చారు. డిసెంబర్ 24, 2002న ఆయన అకాల మరణానికి ముందు వరకు.. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఫోరమ్‌ను స్థాపించి, నాయకత్వం వహించారు. 1996–1998 సంవత్సరాలలో ఆయన ఏపీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు.

## స్వేచ్ఛ ఆధ్వర్యంలో ఎఐ చందమామ కథలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మనుషుల్లో నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా స్వేచ్ఛ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న ' చందమామ కథలు' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన శోబు యార్లగడ్డ, ఆర్కా మీడియా వర్క్స్ వ్యవస్థాపకుడు; శనివారం విడుదల చేశారు. గౌరవ అతిథి రామ్ మిరియాల, గాయకుడు, స్వరకర్త; మరియు ప్రొఫెసర్ గౌరవ్ రైనా, , మాజీ ఛైర్మన్, ; కిరణ్ చంద్ర, వ్యవస్థాపకుడు, స్వేచ్ఛ; చైతన్య చొక్కారెడ్డి, సహ వ్యవస్థాపకుడు , ఓజోనెటెల్; రమాదేవి లంక, డైరెక్టర్, ఎమర్జింగ్ టెక్, తెలంగాణ ప్రభుత్వం; ప్రొఫెసర్ రాజన్, రిజిస్ట్రార్, ; కిరణ్ కుమార్, ఇంటెల్ సహచరుడు ; తానా ఫౌండేషన్ డైరెక్టర్ శశికాంత్ వల్లేపల్లి; నాగార్జున మల్లాది, వైస్ ప్రెసిడెంట్, టెక్ మహీంద్రా; కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోబు యార్లగడ్డ మాట్లాడుతూ ని ఉపయోగించి చందమామ కథలు చెప్పడానికి ముందుకు వచ్చిన స్వేచ్ఛ బృఎందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ వ్యవస్థాపకులు వై కిరణ్ చంద్ర మాట్లాడుతూ ఈ మొత్తం ప్రయత్నం ఎంతో ఉన్నతమైనదన్నారు. నాకు ఇరవై ఏళ్ల క్రితం మొదటి తెలుగు ఆపరేటింగ్ సిస్టమ్‌ను రూపొందించడంలోనూ, ఫాంట్, గ్లోసరీని రూపొందించడంలోనూ చేసిన కృఎషిని గుర్తు చేసిందన్నారు. టెక్నాలజీని ప్రజాస్వామ్యీకరించే దిశలో ఈ ప్రయాణం ఒక తార్కిక అడుగుగా పేర్కొన్నారు. ఈ ప్రదేశంలో మరింత పనిని కొనసాగిస్తాము. ప్రొఫెసర్ గౌరవ్ రైనాతో భాగస్వామ్యం ఆలోచనను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు మద్రాస్‌లోని ఐఐటీ పరిశోధకులు, విద్యార్థులతో సన్నిహితంగా మెలగడంలో మాకు సహాయపడుతుందని తెలిపారు. డేటా సేకరించిన తరువాత తదుపరి దశ కథనాలపై మోడల్‌కు శిక్షణ ఇవ్వడం, తద్వారా అది కొత్త కథనాలను సృఎష్టించగలదన్నారు. చైతన్య ఈ ప్రయత్నానికి నాయకత్వం వహించారని చెప్పారు. ఈ సందర్భంగా ఓజోనెటెల్ సీపీవో కో–ఫౌండర్ చైతన్య మాట్లాడుతూ దీనికి సాంకేతిక నైపుణ్యం అవసరమన్నారు. దాదాపు నెల రోజుల పాటు సాగిన ప్రయత్నాల త్ర్వాత ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ప్రజ్ఞ్కు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని చెప్పారు. టీమ్ దీన్ని మెరుగుపరచడమే కాకుండా తెలుగు మోడల్స్ కోసం ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను కూడా కలిగి ఉందన్నారు. చందమామ కథలు డేటాథాన్ విజయం అధిక నాణ్యత డేటాసెట్‌లను రూపొందించడానికి స్వచ్ఛందంగా నడిచే ప్రయత్నం సాధ్యమవుతుందని నిరూపించిందన్నారు. ఈ డేటాసెట్‌లు, ఓపెన్‌గా ఉండటం వల్ల ఇప్పుడు యూనివర్సిటీలు, స్టార్టప్‌లలో పరిశోధనలు వెలుగులోకి వస్తాయన్నారు. భారతదేశం కోసం కోసం పైప్‌లైన్‌ని కలిగి ఉన్నామన్నారు. మద్రాస్‌లోని ఐఐటీకి చెందిన స్వేచ్ఛా, ప్రొఫెసర్ గౌరవ్ రైనా, ఓజోనెటెల్/ఆల్ప్స్ వంటి సంస్థలు ఇలాంటి పైప్‌లైన్ సాధ్యమేనని చూపిస్తున్నాయన్నారు. భారతదేశ అవసరాలకు ఉపయోగపడే నిజమైన ఓపెన్ పర్యావరణ వ్యవస్థను సృఎష్టించడంపైనే మా దృఎష్టి అన్నారు.



కూకట్ పల్లి నూతన జోనల్ కమీషనర్‌గా అభిలాష అభినవ్ ఐఏఎస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూకట్ పల్లి నూతన జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ (ఐఏఎస్) బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి రాజు సోమవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్రాంతి సంబురాలలో ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ కాలనీలో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబురాలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మాతృశ్రీ నగర్ కాలనీ వాసులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. గ్రామీణ ప్రాంతాలలో జరిగే సంక్రాంతి పర్వదిన వేడుకలు గ్రామీణ ప్రాంతాలను తలపించేలా మాతృశ్రీ నగర్ రెసిడెంట్స్ అసోషియేషన్ వారు సంక్రాంతి సంబరాలను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని,వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మన సాంస్కృతిక, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటి పౌరులపై ఎంతైనా ఉందని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కావూరి , నాగరాజు, వాసు, విజయ్, కిరణ్ ,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాలపై విచారణ జరపాలి : బిజెపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ బిజెపి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, నిజాంపేట అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో గత ప్రభుత్వ పాలనలో కబ్జాలకు గురైన ప్రభుత్వ ఆస్తులపై విచారణ జరపాలని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఆధారాలతో సహ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వం 9 సంవత్సరాల పాలన కాలంలో కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ, దుండిగల్ మున్సిపాలిటీ, నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 1250 ఎకరాలు, 25 వేల కోట్ల ప్రభుత్వ భూములు కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై అలాగే వాటికి సహకరించిన కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కబ్జాదారులపై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి శ్రేణులు కోరారు. అదేవిధంగా ఈ కబ్జాలకు సహకరించిన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకొని, తక్షణమే ఫిర్యాదులో పేర్కొన్న సర్వే నెంబర్లు(13) ప్రభుత్వ భూమిని రక్షించి, ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద గౌడ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కార్పొరేటర్స్, కౌన్సిలర్స్, బిఆర్ఎస్ నాయకులు ప్రోత్బలంతో కబ్జాదారులు యదేచ్ఛగా కబ్జాలు చేశారన్నారు. దాదాపు 540 ఎకరాలు 10వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలు చేసుకొని ప్లాట్లుగా విభజించి అమ్ముకున్నారని అన్నారు. మరొకపక్క పినిక్స్ వంటి బడా కంపెనీలు భారీ నిర్మాణాలు, అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారన్నారు. దుండిగల్ సర్వేనెంబర్ 170, బౌరంపేట నందు సర్వేనెంబర్ 166 నందు వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవడమే కాకుండా గత కలెక్టర్ హరీష్, ఎమ్మార్వో భూపాల్ ఆధ్వర్యంలో 103 ఎన్వోసీలు ఏ విధంగా ఇచ్చారని? వీటి విలువ 1000 కోట్లు ఉంటుందని ప్రశ్నించారు. నిజాంపేట్ కార్పొరేషన్ లో సర్వేనెంబర్ 346 నందు 6 ఎకరాలు, అదేవిధంగా సర్వే నెంబర్ 191, 334,141,142,143 ,490 నందు వందల కోట్ల విలువచేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన ప్రత్యక్షంగా పరోక్షంగా కబ్జాదారులకి సహకరించిన కుత్బుల్లాపూర్, దుండిగల్, నిజాంపేట ఎమ్మార్వోలు, వారికీ సహకరించిన మున్సిపల్ అధికారులు రాత్రిరాత్ర కరెంటు స్తంభాలు, వైర్లు, కరెంటు మీటర్లు ఎలా ఇచ్చారని, ఇలాంటి పూర్తి అంశాలపై విచారణ జరిపి ఈ ప్రభుత్వ భూముల కబ్జాలకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కబ్జాలకు పాల్పడిన వారిపై నావమాత్రం కేసులు నమోదుపై సమీక్షించి పీడీ యాక్ట్ నమోదు చేయాలని, అదే విధంగా 1250 ఎకరాల 25 వేల కోట్ల ప్రభుత్వ భూమిని చేరబట్టిన దానిలో పాత్రధారులైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు ఇతర నాయకుల పాత్రపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. కుత్బుల్లాపూర్లో 25 వేల కోట్ల విలువైన 1250 ఎకరాల ప్రభుత్వ భూమల కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, విచారణ జరిపి దోషులపై, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమి కాపాడాలని, ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నిజాంపేట్ ప్రధాన కార్యదర్శి, బిక్షపతి సెక్రటరీ అరుణ్ రావు, ఫోక్స్ పర్సన్ కౌశిక్ నాయుడు, ట్రెడర్ సీల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ పాత సిటీ ఐటీఐ కాలేజీలో,,,,అప్రెంటీస్ మేళా



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని గవర్నమెంట్ పాత సిటీ ఐటీఐ కాలేజీలో సోమవారంనాడు అప్రెంటీస్ మేళా జరిగింది. ఈ మేళాకు యువతీ, యువకుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ మేళాలో టీఎస్ ఆర్టీసీ సంస్థతో మిధాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పాల్గొన్నాయి. ఈ మేళాలో వీరితోపాటు 8 నుండి 10 మల్టీ నేషనల్ కంపెనీలు అప్రెంటిస్ మేళాలో పాల్గొన్నాయి. 500 నుండి 600 మంది విద్యార్థులు ఈ మేళాలో నమోదు చేసుకున్నారు.



అంబరపేట నియోజకవర్గం లోని కాచిగూడ లో జర్నలిస్టు ప్రవిన్ కుమార్ మిత్రబృాఎందం అయ్యప్ప స్వామి భక్తులు సోమవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహపడి పూజ కార్యక్రమం లో అంబరపేట సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### మేయర్ గద్వాల విజయలక్ష్మికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః జిహెచ్ఎమ్సి జోనల్ కార్యాలయంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమీషనర్ పంకజ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, డివిజన్ శివారులో ఉన్న కాలనీలకు భూగర్భ డ్రైనేజీ, మంచినీరు, కరెంటు స్థంభాలు, వీధి దీపాల సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శాంతి భద్రతల పరి రక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సమస్యలు ఎక్కడ ఉత్పన్నమైనా ఉపేక్షించేది లేదని, అటువంటి వాటిని తనకు ఎప్పుడైనా తెలియపరచ వచ్చునని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని బాచుపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన జె. ఉపేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదివి భాధ్యతలు చేపట్టిన జె. ఉపేందర్ రావుని నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉపేందర్ రావుకు పూల మొక్కను అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి జగదీశ్వర్ గౌడ్ శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయిన సందర్భంగా సోమవారం సీఎం ఏ.రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి జగదీశ్వర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మేలు జరిగేలా ఇళ్ల స్థలాల పట్టాలు,ప్రభుత్వ భూముల పర్యవేక్షణ తదితర అంశాలు సీఎం దృాఎష్టికి తీసుకెళ్లారు.. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిత్యం ప్రజలతోనే ఉంటూ నియోజకవర్గ అభివృాఎద్ధికి ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలని వి.జగదీశ్వర్ గౌడ కి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# అనంతపూర్ జిల్లా నిడపకలులో స్థానిక టిడిపి నేతను

# స్థానిక పోలీసులు నగ్నంగా ఊరేగింపు పట్ల ఖండన

## జె. దశరథ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అనంతపూర్ జిల్లాలోని నిడపకలులో స్థానిక తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నేత చంద్రమోహన్‌ను స్థానిక పోలీసులు నగ్నంగా ఊరేగించిన స్థానిక పోలీసులమీద మానవ హక్కులకింద వెంటనే తగిన చర్యలు తీసుకోవాలంటూ టి.డి.పి.జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని,జాతీయ,రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను డిమాండ్ చేశారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె. దశరత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు తమ విధులను జగన్ సర్కార్‌కు పూర్తిగా అనుకూలంగా వ్యవహరిస్తూ, టి.డి.పి. పార్టీ నేతలమీద కావాలనే తప్పుడు కేసులు బనాయించడం,ప్రజల సమక్షంలోనే వారిని నగ్నంగా ఊరేగించడం ఎంతో సిగ్గుచేటని,ఇలాంటి నీచమైన కార్యానికి పాల్పడిన స్థానిక పోలీసులమీద క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన మానవ హక్కుల సంఘాన్ని కోరారు. టి.డి.పి. నేతను నగ్నంగా ఊరేగించిన సంఘటనపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, డి.జి.పి.లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, పోలీసు బాస్ అయిన కసిరెడ్డి రాజేంద్ర నాథ్‌రెడిలు ప్రేక్షక పాత్రను వహించడం తగదని,ప్రజలకు రక్షణ కల్పించవల్సిన పోలీసుల్లోని కొందరు పోలీసులు వైసిపి ప్రభుత్వానికి ఊడిగం చేయడం వెనుక డి.జి.పి. తగిన సమాధానం చెప్పాలని ఆయన డిమాం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులు బరితెగిస్తున్న వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలోకూడ బి.ఆర్.ఎస్. ప్రభుత్వం పోలీసులను అడ్డంపెట్టుకుని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిందని, చివరికి రాష్ట్ర ప్రజలే బి.ఆర్.ఎస్. ప్రభుత్వానికి గట్టీ బుద్ధి చెప్పిన విషయాన్ని ఆంద్రప్రదేశ్ పోలీసులు గుర్తు తెచ్చుకోవాలని ఆయన ఏద్దేవా చేశారు. టి.డి.పి.నేత చంద్రమోహన్‌ను నగ్నంగా ఊరేగించిన స్థానిక పోలీసులు బేషరతుగా ఆయనకు ప్రజల సమక్షంలోనే క్షమాపణలు చెప్పాలని,లేనిచో వచ్చే ఏన్నికల్లో టి.డి.పి.యే అధికారంలోకి వస్తుందని, అప్పుడు ప్రజాకోర్టులో స్థానిక పోలీసులకు దండన తప్పదని ఆయన హెచ్చరించారు.

# కౌసల్య కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా శివప్రసాద్ శెట్టి ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని ప్రతిష్టాత్మక కౌశల్య కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో నూతన అధ్యక్షునిగా మరో మారు శివప్రసాద్ శెట్టి ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సంక్షేమ సంఘం ఎన్నికల్లో శివప్రసాద్ ఘనవిజయం సాధించారు. ఈ విజయంతో శివప్రసాద్ రెండవసారి కౌసల్య కాలనీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ యొక్క ఎన్నికలలో కౌసల్య కాలనీలో వున్న 140 అపార్ట్మెంట్స్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కాలనీకీ తాను చేసిన సేవ తనను ఎన్నికల్లో గెలిపించిందన్నారు. కాలనీవాసులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీ అభివృాఎద్ధి కొరకు సర్వశక్తులతో పనిచేస్తానని అన్నారు. అందరం కలిసి కాలనీని అభివృాఎద్ధి చేసుకుందామని పిలువునిచ్చారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కె.యం.ప్రతాప్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ వైష్ణవ సేవా సంఘం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వారు ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ లు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. శ్రీ వైష్ణవ సేవా సంఘం, భవనాన్ని నిర్మించుకోవడానికి స్థలాన్ని కేటాయింప చేయాలని సంఘ సభ్యులు ప్రతాప్ ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి, స్థల కేటాయింవుకు కృాఎషి చేస్తానన్నారు. కరోనా సమయంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం తరవున నిత్యవసర వస్తువులను పేద బ్రాహ్మణులకు, అందించినందుకు సంఘం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షులు తిరుమల విష్ణు శేనాచార్యులు, సంయుక్త కార్యదర్శి తిరుమల మధుసూదనాచార్యులు, శ్రీ వేణుగోపాల స్వామి ప్రధాన అర్చకులు, కుత్బు ల్లాపూర్ గ్రామం కృాఎష్ణ చైతన్య రామానుజాచార్యులు, గోపాలచార్యులు, ప్రభాకర్ శర్మ, రఘునాథ చార్యులు, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జియోలాజీకల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రాంగణంలో నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బండ్లగూడలోని జియోలాజీకల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలోని కింగ్స్ మ్యూజియం ప్రాంగణంలో నూతన సంవత్సర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెచ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ సి.హెచ్.వేంకటేశ్వర్‌రావు విచ్చేసి, కేక్ కట్‌చేసి, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా జి.ఎస్.ఐ. ఏస్సీ,ఏస్టీ ఏంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేష్, రీజినల్ సెక్రెటరి మధిర సత్యానారాయణల ఆధ్వర్య ంలో రూపొందించిన న్యూ ఈయర్ క్యాలండర్‌ను ఏడిజి అండ్ హెచ్‌ఓడి వేంకటే శ్వర్‌రావు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిడిజిలో ఏల్.పి. సింగ్ అన్నుమన్ ఆచార్య,ఎస్.ఎన్. మహాపాత్ర,డైరెక్టర్ పి.ఎస్. ఎస్. డా. ఎం.ఎ ల్.దొర,డైరెక్టర్ అండ్ హెచ్.ఓ.ఓ. హార్మోహన్ మిషరా,జాయింట్ డైరెక్టర్ తారకే శ్వర్‌రావు, వివిధ కార్మిక సంఘం నాయకులు ఈ. చంద్రయ్య,పి.సి. మాధ్యు, ఎం. చెక్రేశ్వర్,బి. ఆనంద్‌కుమార లింగ్యా,జె. రాజశేఖర్,ఏ.శివశంకర్, స్వామి, ఆర్. శేఖర్, ఎం.సురేష్, బి. శ్రీనివాస్‌రావు, ఎం.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతీ ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని, అలాగే గ్రామాల్లోని ఆలయాల అభివృాఎద్ధికి పార్టీలకతీతంగా ప్రజలు సహకరించి, వారికీ తోచిన విధంగా ఆలయాభివృాఎద్ధికి పాటుపడాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి 18 మెట్లు బంగారు, వెండి, రాగి, ఇనుము, తగరం వంటి పంచలోహాలతో మెట్లు తయారు చేయుటకు అనుమోలు శ్రీనివాస్ రావు ఒక్క మెట్టుకు రూ. 1,00,000 విరాళమును డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి)కి అందచేశారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి గురు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం ఓబీసీ హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జ్‌గా

# ఆర్. దీపేష్ రాజ్ కుమార్ వర్మ



చార్మినార్, మేజర్ న్యూస్: ఎంఐఎం పార్టీ ఓబీసీ హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జ్ గా ఆర్. దీపేష్ రాజ్ వర్మ నియమితులయ్యారు. తనను ఓబీసీ హైదరాబాద్ ఇన్ ఛార్జ్ గా నియమించిన పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి ఆర్.దీపేష్ రాజ్ వర్మ ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీలందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఎంఐఎం పార్టీ బలోపేతానికి పాటుపడుతానని ఆర్.దీపేష్ రాజ్ వర్మ తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానన్నారు. ఓబీసీలకు ఏ అన్యాయం జరిగిన ఎంఐఎం తరఫున పోరాటం చేస్తానని ఆయన స్పష్టంచేశారు. ఎంఐఎం పార్టీకి ఓబీసీల పూర్తిమద్దతు కూడగడతానని ఆయన స్పష్టంచేశారు.

# శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో ఘనంగా ముగిసిన శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో జనవరి 1వ తేదినుంచి ప్రారంభం అయిన "అమృత్ మహోత్సవ్ -శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం" భాగవత్ కథాప్రవచనాలను శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ప్రియ శిష్యుడు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌చేత నిర్వహిస్తున్న "అమృత్ మహోత్సవ్ - శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" ఆదివారం పూర్ణహుతి కార్యక్రమంతో ఘనంగా జరిగింది. జనవరి,7వ తేదిన సుధామ చరిత్ర,పరిక్షిత్ మోక్షకు సంబంధించిన ప్రత్యేకంగా ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీమద్ భాగవత్ కథ జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమం ముగింపును పురస్కరించుకుని జనవరి,7వ తేదిన సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు భక్తులందరికి సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహించడం జరిగిందని, భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంకు విచ్చేసి న,స హకరించిన వారందరికి మఠం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు శ్రీశ్రీ 108 శ్రీమ హంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ తెలిపారు గత వారం రోజులుగా భక్తులను భక్తి,అధ్యాత్మికంలో ముంచేతిత్తింది. ఈ ప్రాంగణం అంతా రాధే....రాధే.... జై జగన్నాథ్....జై శ్రీకృష్ణ.... అనే నామస్మరణతో ఈ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. కార్యక్రమానికి ప్రతినిత్యం భక్తులనుంచి విశేష స్పందన వస్తోంది. భాగవత్ కథా ప్రవచనాలకు జంట నగరంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలిరావచ్చి,ఎంతో భక్తి,శ్రద్ధలతో బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ అధ్యాత్మిక ప్రవచనాలను భక్తి,శ్రద్ధతో తిలకించారు. అనంతరం భక్తులందరు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌ను దర్శించుకుని,ఆయనకు సాష్టాంగ నమస్కారాలుచేసి,మహరాజ్‌ద్వారా తగిన ఆశీర్వాదం తీసుకున్నారు. చివరగా భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహరాజ్ శిష్యులు ఎంతో శ్రద్ధతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



## ప్రొగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రొగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంవద్ద అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏన్నుకున్నారు. పి.ఎ.ఏ.ఐ. రాష్ట్ర అధ్యక్షులుగా యేనుగుల వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఏన్నికయ్యారు. సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఈ. వెంకటయ్య,మురళీధర్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా అబ్బగోని ఆశోక్‌గౌడ్,డి. చెన్నకేశవరావు పటేల్,సంయుక్త కార్యదర్శులుగా ఎస్. ఆశోక్,కుంభం నరేందర్‌రెడ్డి,పి.కృష్ణవేణి,వర్కల బాల్‌రాజ్,కార్యదర్శులుగా మొకిరాల ఉద్రసీన్,టి.వి. జర్నలిస్ట్ సహస్ర ఏన్నికయ్యారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరిగా సిహెచ్. విజేందర్,పబ్లిసిటీ సెక్రెటరిగా జె. ఆడవయ్యలు ఏన్నికయ్యారు. కల్చరల్ సెక్రెటరిగా వి. బుచ్చిబాబు, కోశాధికారిగా కుంభం మంజులారెడ్డిలు ఏన్నికయ్యారు. మరో 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఏన్నికయినట్లు నూతన కార్యవర్గం ప్రతినిధులు తెలిపారు. నూతన కార్యవర్గంలో మరో 15 మందిని తీసుకోనున్నట్లు,త్వరలో జరుగనున్న కార్యవర్గ సమావేశంలో వారి పేర్లనుసైతం ప్రకటించడం జరుగుతుందని నూతన రాష్ట్ర అధ్యక్షులు యేనుగుల వీరాంజనేయులు తెలియజేశారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వై.అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి.

# నిర్దిష్ట గడువులోపు సి.ఎం.ఆర్.లక్ష్యాన్ని సాధించాలి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిర్దిష్ట గడువులోపు సి.ఎం.ఆర్.(కస్టమ్ మిల్లింగ్ రైస్)లక్ష్యాన్ని సాధించేలా పకడ్బందిగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతోకల్సి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లతో సి.ఎం.ఆర్. ప్రగతిపై ప్రత్యేకంగా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ మాట్లాడుతూ అభయ హస్తం గ్యారంటీలకు సంబంధించి ప్రజలనుంచి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తీరును పూర్తిఅయ్యేలా తగిన ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. రోజువారిగా వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టరు మధుసూదన్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.



## గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి08):

మహిళ అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.రాజేష్ ప్రధాన్,అతని భార్య సస్మిత సాహూ రెండు నెలల క్రితం ఒడిశా రాష్ట్రం నుండి తుక్కుగూడ గ్రామానికి వలస వచ్చారు. అతని భార్య సస్మిత సాహూ వయస్సు 20 సంవత్సరాలు. తుక్కుగూడలోని అగ్రజా హోటల్లో పని చేస్తున్నారు. అయితే ఈ నెల 4న రెండు గంటల సమయంలో రాజేష్ ప్రధాన్ పనికి వెళ్ళాడు. ఆ సమయంలో అతని భార్య ఇంట్లో ఉంది. తర్వాత మూడు గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా అతని భార్య ఇంట్లో కనిపించలేదు. తడు ఆమె మొబైల్ ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల్లో వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు ఎస్సై పి.కే.మధుసూదన్ దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థినులకు మోడల్ పేపర్లను పంపిణీ చేసిన మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సాలర్– ఈ మిల్లత్ తరపున మజ్లీస్‌పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ సోమవారం దారుస్సలామ్‌లో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి విద్యార్థినులకు ఉచితంగా ఆరు సబ్జెక్టులకు సంబంధించిన ఆల్ ఇన్ వన్ బుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమలంఓ పలువురు ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ యాప్‌తో మొబైల్ ఫోన్ రికవరీ

★ బాధితుడికి అందజేసిన దోమ ఎస్ఐ రవిగౌడ్

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 08)ః దొంగిలించబడ్డ మొబైల్ ఫోన్ను సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) యాప్ ద్వారా రికవరీ చేసుకొని బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు. దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామానికి చెందిన కుందేల రామకృష్ణ అనే వ్యక్తి గత సంవత్సరం అక్టోబర్ 25వ తేదిన గ్రామంలో జరుగుతున్న దుర్గామాత నిమజ్జన వేడుకల్లో గుర్తు తెలియని వ్యక్తులు మొబైలు ఫోన్ దొంగిలించారు. దీంతో దొంగించిన విషయం గుర్తించిన అతను వెంటనే పోలిస్ స్టేషన్ వెళ్లి పోలిసులకు ఫిర్యాదు చేశారు. కేసు రిజిస్టర్ చేసుకున్న పోలీసులు.. సిఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ ఫోన్ కు సంబంధించి వివరాలను నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ మేరకు శనివారం మొబైల్ఫోన్ వినియోగిస్తున్న వ్యక్తిని పోలిసులు గుర్తించారు. అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా అతని వివరాలను సేకరించి దొంగిలించిబడ్డ మొబైల్ఫోన్ను స్వాదీనం చేసుకున్నారు. వెంటనే మొబైల్ఫోన్ పోగోట్టుకున్న బాధితుడికి సమాచారం అందించి వారికీ అందజేశారు. దొంగల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని దోమ ఎస్ఐ రవిగౌడ్ సూచించారు.

## మంటల్లో కాలుతున్న గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం






మొయినాబాద్ మేజర్ న్యూస్ : మంటల్లో తగలబడి పోతున్న గుర్తు తెలియని మహిళ మృాతదేహం లభ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసులు సీఐ పవన్ కుమార్ రెడ్డి ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బాకారం రెవెన్యూ శివారులో గల ఓ రిసార్ట్స్ వెళ్లే రోడ్డు ప్రక్కన పొల్లాల్లోకి వెళ్లే మట్టి రోడ్డుపై ఓ గుర్తు తెలియని మృాఎతదేహం మంటల్లో కాలిపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న పోలీసులు సీఐ పవన్ కుమార్ రెడ్డి ఏసిపి జగదీశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్ అడిషనల్ డిసిపి సాధన ర్ష్మీ పెరమాల్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు కాలిపోతున్న మృాఎతదేహాన్ని నీళ్లతో మంటలు ఆర్పి దర్యాప్తు నిర్వహించామని ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు ఏసిపి మాట్లాడుతూ ఎవరో గుర్తుతెలియని మహిళ అందాజ (20) నుండి(25 ) మధ్య వయసు ఉంటుంది ఆమెను గుర్తుతెలియని కొందరు దుండగులు ఎక్కడో ఉరివేసి చంపి అక్కడికి తీసుకొచ్చి మృాఎతదేహాన్ని గుర్తు పట్టకుండా పెట్రోల్ పోసి తగలబెట్టిన ఆనవాలు ఉన్నట్లు ఆయన తెలిపారు మృాఎతదేహం దగ్గర సగం కాలిపోయి ఉన్న ఒక సెల్ ఫోను మాత్రమే దొరికిందని తెలిపారు క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో వివరాలు స్వీకరించి త్వరలోనే నేరస్తులను గుర్తిస్తామని తెలిపారు ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ల ద్వారా మృాఎతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి డెడ్ బాడీని ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తామని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 8): కారు మోటార్ సైకిల్ ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృాఎతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్ర చోటు చేసు కుంది. ఈ సంఘటనకి సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్ర సమీపంలోగురు నానక్ ఇంజనీరింగ్ కళాశాల ముందు అకస్మాత్తుగా కారు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృాఎతి చందారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదం గల కారణాలు పరిశీలించినట్టు తెలిపారు. మృాఎతులు యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన శివకుమార్ 31, రహీం 40గ గుర్తించినట్టు తెలిపారు. ఇద్దరు యువకుల మృాఎతదేహాలను పోస్టుమార్టంకు తరలించి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# ఇంటింటికి రామజన్మభూమి ఆక్షింతల వితరణ కార్యక్రమం

★ పాల్గొన్న సర్పంచ్ పాపిరెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 08)ః శ్రీరామ జన్మభూమి అక్షింతల వితరణ కార్యక్రమం నా చేతుల మీదుగా జరగడం పూర్వజన్మల సుకృతం అని సర్పంచి పాపి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీరామచంద్రమూర్తి అక్షింతల వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాలకు మతాలకు అతీతంగా గడపగడపకు హిందూ బంధువులందరికీ శ్రీరామచంద్రమూర్తి అక్షింతల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, రామస్వామి, సంతోష్, శివశంకర్, పోచయ్య, భూపాల్, శివకుమార్, అజయ్, ప్రభాకర్, రాజు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.